# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 25 సెప్టెంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08


## ఓటర్ నమోదు కార్యక్రమం

# కట్టుదిట్టంగా నిర్వహించాలి



- పెండింగ్ ఉన్న ఓటర్ నమోదు సంబంధించి ఫారం 6, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి
- ఇంటింటి సర్వేల్లలో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదు, ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చు
- సెప్టెంబర్ 28 నాటికి ఇంటింటి సర్వే వంద శాంతం పూర్తి చేయాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి

**జగిత్యాల సెప్టెంబర్ 24(నినాదం న్యూస్):** రాష్ట్రంలో ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి ఈరో నెట్ 2.0 పై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్బంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ గత వారం రోజులుగా నూతన ఓటర్ నమోదు పై చేపట్టిన ఇంటింటి సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటి వరకు 90 శాతం పైగా ఇంటింటి సర్వే పూర్తయిందని, సెప్టెంబర్ 28 నాటికి 100 శాతం ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ ఉన్న ఓటర్ నమోదు సంబంధించి ఫారం 6, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సీఈఓ ఆదేశించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు నోటీసు జారీ చేసి నిర్దేశిత ప్రోసిడ్యూర్ ఫాలో అయిన తరువాత తొలగించాలని అన్నారు. ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని, ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, నూతన ఓటర్ల నమోదు సంబంధించిన అంశాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు. నూతన ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సమర్పించాలని, పోలింగ్ కేంద్రం లోకేషన్, ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లను అప్ లోడ్ చేయాలని అన్నారు. బి.ఎల్.ఓ యాప్ వినియోగంపై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29 ముందు పూర్తి చేయాలని సీఈఓ అధికారులను ఆదేశించారు. మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ జిల్లాల గ్రాడ్యుయేట్స్, టీచర్లు, ఖమ్మం నల్గొండ జిల్లాల టీచర్ల శాసనమండలి సభ్యుల నియోజకవర్గ స్థానాలకు ఎన్నిక కోసం సెప్టెంబర్ 30న ,పబ్లిక్ నోటీస్ జారీ చేసి ఓటర్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు కూడా మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

- మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**జగిత్యాల సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్):** జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, అటానమస్ ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఎన్ ఎస్ ఎస్ చైర్మన్ ప్రొ. కె.రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఉపన్యాసకులు, జాతీయ ఎన్ ఎస్ ఎస్ అవార్డు గ్రహీత, డాక్టర్ మనోహరాచారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ద్దేశిస్తూ కళాశాల ప్రిన్సిపల్ యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, గ్రామీణ సమస్యల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రకృతిని పరిరక్షిస్తూ ప్రజాస్వామిక విలువలను కాపాడాలని, మంచి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకొని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వివరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. ఎస్. మనోహరా చారి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం 40,000 వాలంటరీలతో 1969లో మొదలై ప్రస్తుతం 38 లక్షల వాలంటరీలను కలిగియున్నదని వెల్లడించారు. ఎన్ ఎస్ ఎస్ విభాగం ద్వారా విద్యార్థులు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవా దృక్పథం అలవర్చుకొని ప్రగతి నిర్మాణానికి తోడ్పడాలన్నారు. విద్యార్థులందరూ ఎన్ఎస్ఎస్ వాలంటరీలుగా ముందుకు రావాలని ప్రోత్సహించారు. ఇందులో భాగంగా వాలంటరీలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా సాంప్రదాయక జానపద నృత్యాలతో అలరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి. శ్రీలత, డి. సుజాత, వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య, వాసవి, ప్రమోద్ కుమార్,రాంచందర్ , నీరజ, జమున, సునీత వాలంటరీలు విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# ఇంకా ఎన్నిరోజులు చేస్తారు..?

- అధికారుల నిర్లక్ష్యం వల్లే గండి పూడ్చే పనులు ఆలస్యం
- నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోకూడదు చెప్పండి
- తీవ్రస్థాయిలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి ఉత్తమ్



**కోదాడ (మునగాల), సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్):** నాగార్జున సాగర్ ఎడమ కాల్వ మరమ్మతు పనుల్లో జాప్యంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఇంకా ఎన్నిరోజులు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో నిర్లక్ష్యాన్ని సహించబోమని చెప్పారు. పనుల్లో జాప్యానికి కారణమైన ఇంజినీర్లపై ఎందుకు చర్యలు తీసుకోవద్దో తెలుపాలన్నారు. ఇటీవల వచ్చిన వరదలకు సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కాగితపు రామచంద్రాపురం వద్దనా గర్జున సాగర్ ఎడమ కాలువకు గండిపడింది. గండి పూడ్చివేత పనులు గత వారం ప్రారంభ మయ్యాయి ఆ పనులు ఇప్పటికే పూర్తి కావాల్సి ఉండగా.. ఆ పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.. గండిపూడ్చివేత పనులు జరుగు తున్న తీరును పరిశీలించిన మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లే గండి పూడ్చివేత పనులు ఆలస్యం అవుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పటికైనా పనులు త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

# జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కలిసిన ఎమ్మెల్యే



**అల్వాల్ సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్) :** మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ఏడు కాలనీలకు డ్రైన్ ఔట్లెట్ లేక ఏడు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, దానిని వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్లాపాలి కలిసి వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయకుండానే బహుళ అంతస్తుల బిల్డింగులకు అనుమతులు ఇవ్వడం. పాత డ్రైనేజీ వ్యవస్థలోనే కలపడం ద్వారా చాలా ప్రాంతాల్లో డ్రైనేజీ మురుగు నీరు రోడ్ల పైకి ప్రవహిస్తుందన్నారు. తుర్కపల్లి ప్రాంతంలోని మడుకట్ల బస్తీ, శ్రీదామ్ ఎంక్లేవ్ ప్రాంతాలకు హకీంపేట ఎయిర్ ఫోర్స్ లోపలి నుండి వర్షపు నీటి ప్రవాహం చేరడంతో వర్షాకాలంలో రోడ్లు తలపిస్తున్నాయని . ఇటీవలి ఎయిర్ ఫోర్స్ స్టేషన్ హకీంపేట్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వర్మ ను ఈ సమస్య పై కలవడం జరిగిందని, వారు సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని పైప్ లైన్ ద్వారా నీటిని బయటకు పంపుతామని అన్నారు, జిహెచ్ఎంసి కూడా సపోర్ట్ చేసి నాలా నిర్మిస్తే సమస్య శాశ్వతంగా పరిష్కారమ వుతుంది ఆమ్రపాలితో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఏడు కాలనీల సభ్యులను కూడా కమిషనర్ గారితో మాట్లాడించడం వారి సమస్యలు వారే కమిషనర్ కు తెలియజేసే విధంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి చేసారు. మల్కాజ్గిరి అల్వాల్ సర్కిల్ బల్దియా అధికారులు కనీస ప్రోటోకాల్ పాటించడం లేదని ఎమ్మెల్యే జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా పలు అభివృద్ధి అంశాల పై జీ.హెచ్.యం.సి. కమిషనర్ తో ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల అంజయ్య,బద్దం పరశురామ్ రెడ్డి,కరంచంద్, జీ.కే హనుమంత రావు, డోలి రమేష్, ఉపేందర్ రెడ్డి, అనిల్ కిషోర్, రాము యాదవ్, వెంకటేశ్ యాదవ్, సందీప్ రెడ్డి , ఏడు కాలనీల సభ్యులు పాల్గొన్నారు.

# హైడ్రా నిబంధనలు పేదలకేనా



**అల్వాల్, సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్) :** హైడ్రా నిబంధనలు పేద ప్రజలకేనని తెలంగాణ ఉద్యమకారులు పుట్నాల కృష్ణ, శోభన్ బాబు అన్నారు. మంగళవారంబట్టన్ గూడా మచ్చ బొల్లారం రైల్వే గేట్ దగ్గర సప్తగిరి ఎన్క్లేవ్ లో సుమారుగా 40 సంవత్సరాల నుండి నాగులపల్లి రామస్వామి ఏకైక కుమారుడు వెంకటేష్ రాధా రేకుల షెడ్డు వేసుకొని నివాసము ఉంటున్నారు. గత 40 సంవత్సరములు నుండి మున్సిపల్ అధికారులు ఒక రోజైనా అభ్యంతరం తెలుపని జిహెచ్ఎంసి అధికారులు హైడ్రా పేరున నోటీసులు అందజేశారు. అందులో రోడ్డును ఆక్రమించుకున్నారని ఎసిసి బిల్డింగ్ కు అభ్యంతరం తెలుపుతూమూడు ఫీట్లు కూలగొట్టారు. సరైన పద్ధతి లోనే ఉన్నామని వారు వినకుండా కూల కొట్టారు. ఇది తెలుసుకున్న స్థానిక ఉద్యమకారులు పుట్నాల కృష్ణ శోభన్ బాబు స్థల యజమాని అక్కడ పరిస్థితులను చూసి నిరసన వ్యక్తం చేశారు. బట్టన్ గూడ మొత్తం చెరువులోనే ఉందని పేద వారి స్థలమును కూల కొట్టుడు ఏమిటని విచారం వ్యక్తం చేశారు

# అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించద్దు

**ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్**



**మల్లాపూర్, సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్):** కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జగదీష్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చెయ్యడం లో సాకులు చూపుతూ ప్రభుత్వం జాప్యం చేస్తుందని రుణమాఫీ కానీ రైతులకు ప్రభుత్వం వెంటనే రుణమాఫీ చేయాలని అన్నారు. మల్లాపూర్ మండలం లో 9,500 మంది రైతులకు గాను సుమారు కేవలం 3000 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని మిగతా రైతుల సంగతి ఏంటని ప్రశ్నించారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉందని అన్నారు. ప్రత్యేక అధికారులు గ్రామాలకి మొక్కుబడిగా వెళ్తున్నారని అన్నారు. గ్రామాల్లో స్పెషల్ అధికారులు, కార్యదర్శులు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. గ్రామాల్లో మొక్కలను సంరక్షించడం తమరి బాధ్యత అని ప్రత్యేక అధికారులకు తెలియజేశారు. ప్రభుత్వ అధికారులకు ప్రజల పన్నులతోనే జీతాలు వస్తున్నాయని ప్రజలకు సేవ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేయకూడ దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వీర్ సింగ్, సిరిపూర్ సొసైటీ చైర్మన్ అంజిరెడ్డి, ఏవో లావణ్య, ఐ సి డి ఓ శంకరమ్మ అధికారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికురాలికి నివాళులు

**అల్వాల్, సెప్టెంబర్24 (నినాదం న్యూస్) :** అల్వాల్ సర్కిల్ 27 అల్వాల్ మున్సిపాలిటీ లో పారిశుద్ధ కార్మికురాలుగా పనిచేస్తున్న కళ్యాణి మూడు రోజులుగా అస్వస్థతకు గురై సోమవారం మరణించింది. ఆమె మరణ వార్త తెలుసుకున్న అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి మృతదేహం పై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆమె భర్త సతీష్ కూడా అల్వాల్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్లో పనిచేస్తున్న ఎస్ఎఫ్ఏలు వెంకటేష్, మహేందర్, పారిశుద్ధ కార్మికులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు



# కర్జి జంగాల్ పేట్ ఇసుక రీచ్‌ను అందుబాటులోకి తీసుకురావాలి

**బెల్లంపల్లి సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నెల మండలం కర్జి,జంగాల్ పేట్ ఇసుక రీచ్ ను ప్రభుత్వం వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని బెల్లంపల్లి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ కాంటా చౌరస్తా వద్ద వారు మాట్లాడుతు ఇసుక సరైన సమయంలో సరఫరా జరుగక నిర్మాణ పనులు ఆగిపోయి భవన నిర్మాణ కార్మికులు, మధ్యతరగతి ట్రాక్టర్ యజమానులకు ఉపాధి లేక పరిస్థితులు అగమ్యగోచరంగా మారాయని వారిని ఆదుకునేందుకు ఇసుక రీచ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో పాలవాగు నుండి ఇసుక సరఫరా జరిగేదని ఇప్పుడు కర్జి జంగాలపెట నుండి ఆన్ లైన్ ద్వారా ఇసుక సరఫరా జరగడం ఆగిపోయిందని,కర్జీ జంగాల పేట్ వాగుపై చెక్ డ్యాం నిర్మించడంతో



వాగులో నీరు నిలువ అయ్యి ట్రాక్టర్ లు నడిచే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు.ఇసుక తరలింపుకు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించడంలో ప్రభుత్వం,సంబంధిత శాఖలు పూర్తిగా విఫలమయ్యాయి.ఈ విషయమై బెల్లంపల్లి ఎమ్మెల్యే యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి చేసి,ఖర్జీ జంగాల్ పేట్ వాగుపై రోడ్ డ్యాం లేదా ఇతర పద్ధతులను అనుసరించి ఇసుక సరఫరా అందుబాటులోకి తేవాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కన్వీనర్ మణిరాం సింగ్,ఐ ఎఫ్ టి యు నాయకులు చాంద్ పాషా,ఎస్ జి కె ఎస్ నాయకులు అంబాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంకు ధన్యవాదాలు

- రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయింపు పై హర్షం
- ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల చింటూ

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బీసీ కాలనీకి రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయించడం సంతోషంగా ఉందని ఎన్ ఎస్ యు ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల చింటూ అన్నారు. మండలంలో రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముల్కనూర్ స్టేట్ బ్యాంక్ నుండి కొత్తపల్లి ఎక్స్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణానికి రూ.1 కోటి 35 లక్షలు నిధులు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మండలంలో నూతన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేదని ఆరోపించారు. ఎన్నో సంవత్సరా లుగా బీసీ కాలనీకి రోడ్డు లేక కాలనీవాసులు అవస్థలు ఎదుర్కొన్నామని, అయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. రోడ్డు నిర్మాణం కోసం గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు సైతం చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే



కాలనీవాసుల కష్టాలను గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని నిధులు కేటాయించారాని, అందుకు కాలనీవాసుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 24(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి సిహెచ్పి వద్ద మంగళవారం అక్రమంగా తరలిస్తున్న పశువుల వాహనం రెబ్బెన పోలీసులు పట్టుకున్నారు.. రెబ్బెన సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ వివరాల ప్రకారం... మండలంలోని గోలేటి సి.హెచ్.పి. వద్ద రెబ్బెన పోలీసులు మంగళవారం ఉదయం 8.30 గంటల సమయంలో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఆసిఫాబాద్ వైపు నుండి బెల్లంపల్లి వైపు వెళుతున్న ఎం హెచ్ 34 బి జెడ్ 7330 నెంబర్ గల బొలెరో మాక్స్ పికప్ వాహనంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఎనిమిది ఎద్దులను తరలిస్తూ పట్టుబడ్డారు. బొలెరో మాక్స్ పికప్ డ్రైవర్ మెస్రం ప్రతి క్, క్లీనర్ షేక్ ఆసిఫ్ లను విచారించగా మహారాష్ట్రలోని గడ్ చాందూర్ కు చెందిన సులేమాన్ ఖాన్ అనే వ్యక్తికి సంబంధించిన ఎనిమిది ఎద్దులు గడ్ చాందూర్ నుండి హైదరాబాద్ తరలిస్తున్నారు . ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఎద్దులను తరలిస్తూ పట్టుబడడంతో పట్టుబడిన ఎద్దులను కాగజ్నగర్ గోశాలకు తరలించి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు..

# శ్రీ లక్ష్మి హోమ్స్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా

- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 24(నినాదం న్యూస్) :** మల్కాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ హోమ్స్ కాలనీలోని నూతన ఇరవై ఇండ్లకు మురికి కాలువ సమస్య ఉందని వరద నీళ్ళు బయటకు వెళ్లక ఇబ్బందులు పడుతున్నామని సుడా చైర్మన్ ను సుడా కార్యాలయంలో కలిసి సోమవారం వినతి పత్రం ఇచ్చారు. మంగళవారం ఉదయం సుడా ఇంజనీరింగ్ అధికారులతో కలిసి చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.మల్కాపూర్ మెయిన్ రోడ్డులో మురికి కాలువలు లేకపోవడం వల్ల నీళ్ళు ఎక్కడికక్కడ నిలిచి పోతున్నాయని ఆ సమస్య పరిష్కరిస్తే మిగితా సమస్యలు పరిష్కారమవుతాయని సాధ్యమైనంత తొందరలో సమస్యలు పరిష్కరిస్తామని నరేందర్ రెడ్డి కాలని వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సుడా డిఈ రాజేంద్రప్రసాద్,ఏఈ రమేష్,మల్కాపూర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్,కాలనీ వాసులు బుర్ర శరత్ కుమార్, వాసంతి,శ్రీలత జితేందర్, రామకృష్ణ ,అనిల్ శ్రీనివాస్,శరత్ కుమార్,కాంతారావు,ఊరడి లత, హస్తపురం తిరుమల,రజిత రెడ్డి,శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,అల్వాల భరత్,లింగంపల్లి లక్ష్మణ్,మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# 26, 27 తేదీల్లో మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణ

- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్

**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్) :** జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఈ నెల 26, 27 తేదీలలో ఉదయం 11 గం?లకు నిర్వహించనున్న మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26వ తేదీన వీరనారి చాకలి ఐలమ్మ, 27వ తేదీన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# హైదరాబాద్‌కు తరలిన రేషన్ డీలర్లు



**కోదాడ, సెప్టెంబర్ 24(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. హైదరాబాదు పటాన్ చెరువులో జరుగుతున్న, భారీ భహిరంగ సభకు సూర్యాపేట జిల్లా కోదాడ నుంచి రేషన్ డీలర్లు భారీగా తరళి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, దానిలో భాగంగానే రేషన్ డీలర్లకు 5000 రూపాయలు గౌరవ వేతనం ఇస్తామని, అలాగే ప్రతి క్వింటాకి 300 రూపాయలు కమిషన్ కూడా పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చారని అన్నారు. కానీ 9 నెలలు గడుస్తున్నా తమను పట్టించుకోకపోవడం పట్ల చాలా బాధా కర మని, ఈ సందర్భంగా రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను వెంటనే అమలు పరచాలని కోరుతూ, హైదరాబాదులో జరిగే భారీ బహిరంగ సభకు కోదాడ నుంచి భారీగా రేషన్ డీలర్లు తరళివెళ్లారు.

# సీజనల్ వ్యాధులపై ఆరోగ్య శిబిరం : డాక్టర్ సంతోష్ కుమార్



**గరిడేపల్లి సెప్టెంబర్ 24( నినాదం):** సీజనల్ వ్యాధులపై ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు హెచ్ డబ్ల్యు సి డాక్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామంలో సీజనల్ వ్యాధుల వల్ల ఇబ్బందులు పడుతున్నా తరుణంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న తల,నడుం,కాళ్ళు, చేతులు నొప్పులు మరియు వాపులు దగ్గు,జలుబు,టైఫాయిడ్ మలేరియా,డెంగ్యూ జ్వరాలు మొదలైన వివిధ రకాల సీజనల్ వ్యాధులు వాళ్ల ఇబ్బంది పడుతున్నందున మెడికల్ క్యాంపు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు వ్యాధుల ప్రబలు పడకుండా ఇండ్లు శుభ్రంగా ఉంచి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం బిపి,షుగర్ పరీక్షలు చేసి మందులు ఇచ్చి మరియు అభ కార్డులు జనరేట్ చేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మల్లారెడ్డి, అంబటి బాలరెడ్డి, కందుల వెంకట్ రెడ్డి,అనంతు కోటయ్య, శ్రీను,ఏఎన్ఎం ఎం.విజయ, ఆశ వర్కర్లు కె.స్వర్ణ,కె భవాని, పిబూబమ్మ,సిహెచ్ వెంకటమ్మ, ఎం లక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏకేవీఆర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం




**భీమదేవరపల్లి సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని ఏ కె.వి.ఆర్ డిగ్రీ అండ్ జూనియర్ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్, జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎన్ఎస్-ఎస్ ఆవిర్భావం ఈ పథకం ప్రత్యేకత,నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలను గూర్చి, ఎన్ఎస్ఎస్ లో వాలంటరీగా సేవ చేసినందుకు కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. ఈ తరం విద్యార్థులలో ఉన్న సేవా నిధిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు బి శ్రీకాంత్, జి ఓదేలు, ఎస్ భారతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్స్‌కు ఉపాధి కల్పించడంలో ప్రైవేట్ పాఠశాలల పాత్ర కీలకం

- **సీనియారిటీ ఉన్న ప్రైవేట్ ఉపాధ్యాయులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి**
- **ట్రస్మ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**




**కరీంనగర్, సెప్టెంబర్ 24(నినాదం న్యూస్) :** విజ్ఞాన గని ఉపాధ్యాయుడు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సన్మాన సమ్మేళనంలో ప్రైవేటు ఉపాధ్యాయుల ప్రతిజ్ఞ ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్మ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యను అందించడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తూ అనేక బడ్జెట్ పాఠశాలలు నిరంతర కృషి చేస్తున్నాయని ఎలాంటి ఆధారం లేని అనేకమంది గ్రాడ్యుయేట్స్ ని ఉపాధి కల్పించడంలో ప్రైవేట్ పాఠశాలలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి వీరికి హెల్త్ కార్డ్స్ తో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ 10 లక్షల వరకు కేంద్ర ప్రభుత్వం సంరక్షణ చట్టం చేయాలి ఈఎస్ఐ విద్యా సుంకం విద్యాసంఖం ద్వారా ప్రీమియం కట్టాలని ఈ సౌకర్యాలను సప్రభుత్వాలు కల్పించాలని సీనియారిటీ ఉన్న ఉపాధ్యాయులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు ఈరోజు సమాజానికి శాసనసభల కి రాజ్యసభలకు ఉన్నత విలువలతో కూడినటువంటి గ్రాడ్యుయేట్స్ రావాలి అని అలా వచ్చి నిలబడిన వారికి అందరూ ప్రోత్సహించాలని తెలియజేశారు ఆల్ ఇండియా ప్రిన్సిపల్స్ అండ్ లీడర్స్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ సెక్రెటరీ డాక్టర్ ఏ జోష్ణ రావు మాట్లాడుతూ, ప్రైవేటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విధివిధానాలు క్రమశిక్షణ నర్సరీ నుండి ఉండే చిన్నారి పిల్లలకు ఓపికతో కూడినటువంటి విద్యను అందించడంలో ప్రైవేట్ స్కూళ్లలో కోకొల్లులుగా ఉన్నారని తెలియజేశారు వారి అసోసియేషన్ ద్వారా ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకు బహుమతులు అందిస్తామని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, సిరిసిల్ల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముసుకు తిరుపతిరెడ్డి,పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సిద్దయ్య,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు,సుభాష్మామ 13 జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు,కరీంనగర్,మెదక్,అదిలాబాద్,ఉమ్మడి జిల్లా నుంచి వచ్చినటువంటి కరస్పాండెంట్లు వివిధపాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగంపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**జమ్మికుంట సెప్టెంబర్ 24,(నినాదం న్యూస్) :** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు ఇటీవల ఏర్పాటు చేసిన యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ కుమార్ అధ్యక్షతన విద్యార్థులకు పర్యాటరంగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఓదెల్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో పర్యాటక రంగం ప్రాముఖ్యత రోజురోజుకు పెరిగిపోతుందని ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయని వాటిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. దేశ సంస్కృతిక పర్యాటక ప్రదేశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. చారిత్రాత్మక ప్రదేశాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఓదెల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవను కలవచుకోవాలన్నారు శ్రమదానంలో ముందుండాలని సూచించారు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు చదువుతోపాటు ఇతర రంగాల్లో రాణించాలని సూచించారు ఈ సందర్భంగా విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల తయారి పర్యావరణ పరిరక్షణ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్ర%శీ% డాక్టర్ రవి డాక్టర్ రవీందర్ డాక్టర్ శ్యామల డాక్టర్ రవిప్రకాష్ మమత శ్రీనివాస్ ఉమా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ చైర్మన్లు పార్లమెంటరీ కన్వీనర్లకు సన్మానం



**జమ్మికుంట, సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్) :** తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి,రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన కార్పొరేషన్ చైర్మన్ లను పార్లమెంటరీ కన్వీనర్లను ఘనంగా సన్మానించారు. మంగళవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో సబ్బండ వర్గాలకు నూతనంగా నియమితులైన 17కార్పొరేషన్ చైర్మన్ లను సన్మానం చేశారు. వీరుతోపాటు 17 పార్లమెంటు కన్వీనర్లను సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా కుల సంఘ నాయకులను సన్మానం చేశారు. పెద్దపల్లి పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ రామగిరి లింగయ్య కరీంనగర్ పార్లమెంటరీ కన్వీనర్ తౌవిటి సదానంద చారి కరీంనగర్ ఉమ్మడిజిల్లా కన్వీనర్ జమ్మికుంటకు చెందిన కాసుల కిరణ్ కుమార్ కో కన్వీనర్ దర్మల శంకర్ లను ఘనంగా సన్మానించారు.

# 27న ఉద్యోగ మేళా

**జిల్లా ఇంటర్మీడిట్ విద్యాధికారి కటుకం అంజయ్య**

**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్) :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 27న ఉదయం 9.30 గంలకు హెచ్.సి.ఎల్. టెక్నాలజీస్ వారు నిర్వహిస్తున్న టెక్బి కార్యక్రమంలో భాగంగా ఉద్యోగ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇంటర్మీడిట్ విద్యాధికారి కటుకం అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో 2023, 2024 సంవత్సరాలలో సి.ఈ.సి., బి.పి.సి., ఒకేషనల్ గ్రూప్లో 75 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ధృవపత్రాలు, ఆధార్కార్డు నకలు, ఒక ఫొటో, అండ్రాయిడ్ మొబైల్తో హాజరు కావాలని తెలిపారు. ఇతర వివరాలకు హెచ్.సి.ఎల్. ప్రతినిధి 75691770 71 నంబర్లో సంప్రదించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రాంలీలా దసరా ఉత్సవ కమిటీ పోస్టర్ ఆవిష్కరణ

- మానకొండూర్ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్, సెప్టెంబర్ 24(నినాదం న్యూస్) :** ఎల్.ఎం.డి కాలనీలోని రాంలీలా మైదానంలో ఘనంగా దసరా ఉత్సవాల నిర్వహణ రాంలీలా ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా కుంట రాజేందర్ రెడ్డి, కో- కన్వీనర్ గా గవ్వ రాజేందర్ రెడ్డి, సభ్యులుగా గూడ కమలాకర్, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, గవ్వ రవీందర్ రెడ్డి నియమాకం. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఉద్యోగ సంఘాలను అందరిని కలుపుకొని రాంలీలా వేడుకల నిర్వహణ వేడుకల్లో ప్రజలను ఉత్తేజపరచడానికి తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ మానకొండూర్ నియోజకవర్గ ప్రజలే కాకుండా కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి కూడా పెద్ద ఎత్తున ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. రాంలీలా వేడుకలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని నిర్వహణ కమిటీకి సూచించారు.

## అకాల వర్షంతో అపార నష్టం

- పంట చేతికొచ్చే సమయంలో నేలపాలు
- ఆందోళనలో రైతులు ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

**జమ్మికుంట, సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్) :** మంగళవారం మధ్యాహ్నం జమ్మికుంట మండల పరిషత్ ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షంతో రైతులకు అపార నష్టం వాటిల్లిందని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా మొదలైన వర్షం సుమారు రెండు గంటల పాటు భారీగా కురిసింది. దీనితో చేతికొచ్చిన వరి పంట నేలకొరిగి తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు వరి దెబ్బ తినగా మరోవైపు ఇప్పుడిప్పుడే చేతి కొస్తున్న పత్తి పంట కు సైతం నష్టం బాటిలిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి పంటలో ఇప్పుడిప్పుడే పత్తి పగిలి రైతు ఏరుకుందాం అనే సమయంలో అకాల వర్షం పడటంతో పత్తి మొత్తం వర్షానికి తడిసి నల్లగా మారుతుందని అంతేకాకుండా కాయలు ర్యాలీ రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.


**అకాల వర్షంతో అపార నష్టం..**
**విలాసాగర్ గ్రామ రైతు తిప్పారపు బాపురావు**



మంగళవారం మధ్యాహ్నం అకస్మికంగా కురిసిన భారీ వర్షంతో పంట పొలాలు దెబ్బతిన్నాయని ఒకవైపు వరి మరొకవైపు పత్తి భారీ వర్షంతో రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షంతో ఇప్పుడిప్పుడే పంట చేతికి వచ్చే సమయంలో వరి గాలికి పడిపోవడం జరిగిందని మరోవైపు పత్తి మొక్కలు కూడా దెబ్బతిన్నాయని కాయలు రాలి పోయాయని అక్కడక్కడ కూసిన పత్తి మొగ్గలు వర్షానికి తడిసి నల్లగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

## పాషా ఇంటర్నేషనల్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎదగాలి

- డాక్టర్ రేవంత్, సంఘమిత్ర



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 24,(నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న షేక్ మహమూద్ పాషా ఇంటర్నేషనల్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎదగాలని ఆళ్లపల్లి మండల మెడికల్ ఆఫీసర్ అర్వపల్లి రేవంత్, డాక్టర్ సంఘమిత్ర కోరారు. మంగళవారం స్థానిక పి హెచ్ సి లో పాషకు సన్మాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు ఈ మాటలు అన్నారు. పాషా అకుంఠిత దీక్ష రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు కారణమని, వాస్తవానికి ఇంటర్నేషనల్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు కూడా పాషా అర్హుడని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నరేష్ ,శ్రీధర్ ,బాబు మురళి, ల్యాబ్ టెక్నీషియన్ పార్వతి ,స్టాఫ్ నర్స్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# పేదల కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండానే

- సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్















**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్) :** సిపిఎం కుత్బుల్లాపూర్ మండల శాకా మహాసభల సందర్భంగా సూరారం డివిజన్ షాపూర్ నగర్ పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు జి వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుండి దేశవ్యాప్తంగా పార్టీ శాఖ మహాసభలు జరుగుతున్నాయని అందులో భాగంగానే కుత్బుల్లాపూర్ మండల పరిధిలో ఉన్న శాఖ మహాసభలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. ఈ మహాసభల లో సంజయ్ గాంధీ నగర్ శాఖ కార్యదర్శిగా పసుల అంజయ్య, షాపూర్ నగర్ శాఖ కార్యదర్శిగా స్వాతి, అసంఘటిత రంగం శాఖ కార్యదర్శులుగా దేవదానం, కరుణాకర్, గాజులరామారం శాఖ కార్యదర్శిగా జాకీర్ హుస్సేన్, చింతల్ శాఖ కార్యదర్శిగా కామ్రేడ్ బి. సత్యం ల ను ఆయా శాఖ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన శాఖ కార్యదర్శిలు తమ శాఖ పరిధిలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేయాలని, పేదల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని సూచించారు. గతంలో షాపూర్ నగర్ ప్రాంతంలో పార్టీ ఆధ్వర్యంలో రోడ్లు మంచినీటి పైపులైన్ల కోసం రిలే నిరాహార దీక్షలు చేసి సాధించుకోవడం జరిగిందని తెలిపారు. మండల పరిధిలో ఉన్న ప్రజా సమస్యలను ప్రజా ప్రతినిధుల అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని, రేషన్ కార్డులు, వితంతు, వికలాంగుల, వృద్ధాప్య పెన్షన్లను పారదర్శకంగా ఇవ్వాలని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పేదలకు పంచాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. పేదల కార్మికుల, ఉద్యోగుల హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులు లేనని రాజకీయ పార్టీలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టు లేనని వాపోయారు. రాష్ట్రంలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీలు ప్రజల సమస్యలు గాలికొదిలేసి వ్యక్తిగత దూషణలకే ఎక్కువ సమయం ఇస్తున్నారని, హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూల్చడం తగదని పేదలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మైసయ్య, రామారావు, సంజీవరాజు, నాగమణి, జమున, కృష్ణ, అంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యకర్తల సమావేశం

- భారీగా తరలిన కార్యకర్తలు
- కీలకంగా వ్యవహరించిన మాజీ కార్పొరేటర్ కొమర్శెట్టి సాయిబాబా
- పార్టీ కీలక బాధ్యతలు అప్పగించే యోచనలో అధిష్టానం




**మాదాపూర్ (నినాదం) ప్రతినిధి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో తిరుగులేని శక్తిగా ఎదిగిన బిఆర్ఎస్ పార్టీ గత కొన్ని నెలల నుంచి స్తబ్దత నెలకొంది. తిరిగి పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు ఆ పార్టీ కీలక నేత కేటీఆర్ నియోజకవర్గం నేతలతో తెలంగాణ భవన్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నేతలు పోయినంత మాత్రాన పార్టీకి వచ్చే నష్టం ఏమీలేదు. కార్యకర్తలే పార్టీకి ప్రధాన అండ. కార్యకర్తలు నేతలుగా ఎదిగి పార్టీని ముందుండి నడిపించాలని కేటీఆర్ కార్యకర్తలలో భరోసా నింపే ప్రయత్నం చేశారు. కష్టించి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు.బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన అరికెపూడి మరో ఏడు మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలోకి మారడంతో బి ఆర్ ఎస్ పార్టీ నేతలలో నైరాశ్యం నెలకొంది. ఈ పరిస్థితుల నుంచి గట్టెక్కించేందుకు పార్టీ అధినాయకత్వం చొరవ తీసుకొని ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లడం పార్టీ అధిష్టానం సంతోశం వ్యక్తం చేసింది.ఒక ఎమ్మెల్యే,, పదిమంది కార్పొరేటర్లు, నియోజకవర్గంలో పేరు మోసిన నాయకులంతా ఒకే పార్టీ లో ఉండి మరో రాజకీయ పార్టీకి అవకాశం లేనంతగా ఎదిగిన పార్టీ ప్రస్తుతం క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన సమావేశానికి గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరి శెట్టి సాయిబాబా కీలకంగా వ్యవహరించారు. కార్యకర్తలను సమీకరించి తెలంగాణ భవన్ కు తరలించారు. పార్టీ అదినాయకత్వంతో ప్రత్యేక గుర్తింపు పొందారు. నియోజకవర్గ ఇన్చార్జి ఎవరు శేర్లింగంపల్లి నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీకి ప్రస్తుతం బాధ్యత వహించే ఇన్చార్జిలను నియమించలేదు. దీంతో నేతలు, కార్యకర్తలు మధ్య సమన్వయం లోపించిందనే భావన వ్యక్తం అవుతుంది. ఈ పరిస్థితులలో మాజీ కార్పొరేటర్ బి ఆర్ ఎస్ సీనియర్ నేత కొమరశెట్టి సాయిబాబాకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. తెలంగాణ భవన్లో జరిగే కార్యకర్తల ప్రత్యేక సమావేశంలో వేదిక పైకి సాయిబాబా ఒక్కరికే అవకాశం కల్పించడం సాయిబాబా కు కీలక బాధ్యతలు అప్పగిస్తారని చెప్పడానికి ఇందుకు బలం చేకూరుతుంది. పార్టీ ఆవిర్భావం నుంచి బిఆర్ఎస్ లోనే ఉంటూ ప్రధాన నాయకుడిగా ఎదిగిన సాయిబాబా కీలక వ్యక్తులు పార్టీ మారిన ఆయన సొంత పార్టీలోనే ఉంటున్నారు. వివాద రహితుడిగా పేరున్న ఇతనికి పార్టీ కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కార్పొరేటర్ గా ఓడిపోయిన ప్రజలతో పార్టీ కార్యకర్తలతో తత్స సంబంధాలు కొనసాగిస్తూ వస్తున్నారు. గతంలో జరిగిన బల్దియా ఎన్నికలలో అనూహ్యంగా ఓటమిపాలయ్యారు. నిజాయితీగా ఉండి ప్రజలకు సేవలు అందించిన తగిన గుర్తింపు రాలేదని సొంత పార్టీ నేతలే ఆవేదన వ్యక్తం చేశారంటే సొంత పార్టీ నేతల్లో సాయిబాబాకు ఉన్న గుర్తింపు అర్థం చేసుకోవచ్చు. తనకు పార్టీ ఏ బాధ్యత అప్పగించిన చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఈ సందర్భంగా సాయిబాబా చెప్పారు. పార్టీ నుంచి నేతలు వెళ్లిపోయినంత మాత్రాన ఎవరు దిగాలు పడాల్సిన పనిలేదని కలిసికట్టుగా కష్టించి పార్టీ అభివృద్ధికి కృషి చేద్దామని చెప్పారు.

# చెన్నాపూర్ నుండి రాజక్కపల్లి వరకు మంచినీటి లైన్ ఎస్టిమేట్ చేయాలి

- అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్సార్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 నినాదం న్యూస్ ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చెన్నాపూర్ రూపిరెడ్డిపల్లి, దామరంచపల్లి క్రాస్ రోడ్డు, చిన్నకోడెపాక, విజ్జయ్యపల్లి మీదుగా రాజక్కపల్లి గ్రామం వరకు ఆయా గ్రామాల ప్రజలకు మంచి నీటి సౌకర్యం కొరకు తక్షణమే సంబంధిత శాఖల అధికారులు లైన్ ఎస్టిమేట్ తయారు చేసి ఇవ్వాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులకు సూచించారు. మంగళవారం సాయంత్రం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూ ఎస్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చెన్నాపూర్ గ్రామం నుండి రాజక్కపల్లి గ్రామం వరకు మంచి నీటి సౌకర్యం కొరకు లైన్ ఎస్టిమేట్ చేయాలని కోరారు. అదేవిధంగా, దామరంచపల్లి, చిన్నకోడెపాక, విజ్జయ్యపల్లి, రాజక్కపల్లి గ్రామాల పరిధిలో ఉన్న లోలెవల్ వంతెనలు దెబ్బతిన్నాయని, వాటిని మరమ్మత్తులు చేయాలని పీఆర్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రోడ్లు, మంచి నీటి పైపులైన్లు, సైడ్ డ్రైనేజీ తదితర పనుల పురోగతిపై ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సమయపాలన తప్పనిసరి



- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి
- ప్రతి శాఖకు సంబంధించిన ఫైలు ఈ ఆఫీస్ ద్వారానే పరిష్కరించడం జరుగుతుంది
- అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్) :** ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయాలంటే అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సమర్థవంతమైన పాలన లక్ష్యంగా ముందుకు పోతున్నామని ఇందుకుగాను
అన్ని శాఖల అధికారులు సమన్వయం చాలా అవసరమని చెప్పారు అత్యవసర పరిస్థితుల్లో అధికారులు సెలవు పై వెళ్ళినప్పుడు తప్పనిసరిగా జిల్లా కలెక్టర్ గారి అనుమతి తీసుకోవాలన్నారు 26వ తారీఖున ఇన్చార్జి మంత్రివర్యులు సమావేశం ఉన్నందున అభివృద్ధి సంక్షేమ పథకాల సమగ్ర సమాచారాన్ని తయారు చేసుకుని వివరించాలన్నారు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేపట్టాలన్నారు అమ్మ ఆదర్శ పాఠశాలల పరిశీలన చేసి నివేదికల సమర్పించాలన్నారు సివిల్ రైట్స్ డే , ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు అన్ని గ్రామపంచాయతీలో అవగాహన కల్పించాలన్నారు జిల్లాలో కుల బహిష్కరణలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని శాఖల లో సీసీటీవీ కెమెరాల అమర్చాలని చెప్పారు. ఈ ఆఫీస్ ద్వారా చేపట్టే ప్రతి ఫైలు ఎప్పటికీ భద్రంగా ఉంటుందని మాన్యువల్ ఫైల్స్ ఇకనుండి చూడడం జరగదని అన్నారు జిల్లాను టూరిజం స్పాట్ గా రూపొందించే విధంగా టూరిజం ప్రాంతాలను గుర్తించి లిస్టు రూపొందించి డాక్యుమెంటేషన్ రూపంలో భద్రపరిచేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు
జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సంబంధిత అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ అందక ఎండుతున్న పంట పొలాలు

- మండల వ్యాప్తంగా రైతులకు అపార నష్టం
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ అధికారులు
- రైతులను పట్టించుకోని ప్రభుత్వం
- యుద్ధ ప్రాతిపదికన రైతులను ఆదుకోవాలి
- రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది
- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి



**కోదాడ (అనంతగిరి),సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల వ్యాప్తంగా ఉన్న రైతులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని,వారి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటామని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షపు బీభత్సం సంభవించి 20 రోజులు గడుస్తున్నా విద్యుత్ కు సంబంధించిన పనులు మాత్రం నత్తనడకనే జరుగుతున్నాయని అన్నారు.మండలంలోని చనుపల్లి,పాలవరం,పాలవరం తండా,కిష్టాపురం,మొగలాయికోట, శాంతినగర్,గొండ్రియాలా,కొత్తగూడెం గ్రామాలలోని రైతులు విద్యుత్ లేకపోవడం వలన పంటలు ఎండిపోయి నేర్రలు బారిన పరిస్థితులో,దిక్కుతోచక అయోమయ స్థితిలో అన్నదాతలు ఉన్నారని వారు తెలిపారు.రైతులకు న్యాయం చేయాలని విద్యుత్ అధికారులను సంప్రదిస్తే నేడు,రేపు అని కాలయాపన చేస్తున్నారని వాపోయారు.రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి సాగు చేస్తుంటే ప్రభుత్వ నిర్వాకం,విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యానికి పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని,తక్షణమే స్పందించి యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తిచేసి రైతులను ఆదుకోవాలని,లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు అధికారులను హెచ్చరించారు.

# వచ్చే జూన్ నుంచి నర్మెట ఆయిల్ ఫామ్ మిల్లు రైతులకు అందుబాటులోకి

- వే బ్రిడ్జ్ ట్రయల్ రన్‌ని ప్రారంభించిన ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్):** రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను వేగవంతం చేయాలని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి అధికారులను ఆదేశించారు. నంగు నూరు మండలం నర్మెట లో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను ఆయిల్ ఫెడ్ అధికారులు జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, హెచ్ ఆర్ మేనేజర్ సత్యనారాయణ, ఇతర అధికారులతో కలిసి ఆయన మంగళవారం ప్యాక్టరీ పనులను పరిశీలించారు. అనంతర వే బ్రిడ్జ్ ట్రయల్ రన్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను వేగవంతం చేసి వచ్చే జూన్ వరకు రైతులకు అందుబాటులో కి తెచ్చేందుకు త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర మంత్రులు, స్థానిక శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధుల చేత నర్మెట ఆయిల్ మిల్ ను ప్రారంభించడానికి త్వరగా పనులు పూర్తి చేయాలని అదికారులను ఆదేశించారు. అత్యాధునిక టెక్నాలజీ, అన్ని వసతులతో కూడిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని నర్మెటలో నిర్మించడం జరుగుతుందన్నారు.ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో నూనె ఉత్పత్తి చేయడమే కాదు, రిఫైనరీని పెట్టి ఫైనల్ ప్రొడక్ట్‌ను ఇక్కడ నుంచే నేరుగా మార్కెట్‌లోకి పంపడం జరుగుతుందన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**చౌటుప్పల్,సెప్టెంబరు 24(నినాదం న్యూస్):** శాంతి భద్రతలకు భంగంకలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ అన్నారు. సోమవారం రాత్రి పట్టణ కేంద్రంలోని అంజనానగర్‌లో జరిగిన ఘర్షణలో 8 మందిని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. ఈఘటనపై పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## తెలంగాణ సాయుధ పోరాటం

# భూమి కోసం వెట్టిచాకిరీ.!.

- సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్) :** ప్రతినిధి గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగింది భూమి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. మంగళవారం గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా ఇటీవల మరణించిన సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం ఈ దేశ చరిత్రలోనే అత్యంత విలువైన పోరాటమని ఆయన అన్నారు. దేశంలోని పేద ప్రజలకు భూమి కావాలని నినాదాన్ని పార్లమెంటు వరకు తీసుకెళ్లిన ఏకైక పోరాటం తెలంగాణ సాయుధ పోరాటం అని ఆయన గుర్తు చేశారు. ఈ రైతాంగ సాయుధ పోరాటంలో కుల మత ప్రాంతాలకు అతీతంగా కడుపు కాలిన ప్రతి ఒక్క రైతు మధ్య తరగతి ప్రజలు అందరూ కలిసికట్టుగా పోరాటం నిర్వహించారని తెలిపారు. ఇంతటి గొప్ప పోరాటాన్ని తెలంగాణ రాష్ట్రంలో కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థం కోసం కేవలం నిజం నవాబుకు వ్యతిరేకంగా హిందువులు పోరాటం నిర్వహించారని బిజెపి అసత్య ప్రచారం చేస్తుందని ఆయన తెలిపారు. బిజెపికి ఈ పోరాటానికి ఎలాంటి సంబంధం లేదని ఆయన మరో మారు తెలిపారు. కేవలం ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా బిజెపి వైఖరి ఉందని ఈ వైఖరిపై కమ్యూనిస్టు పార్టీలు, ప్రజాస్వామ్యవాదులు తిప్పి కొట్టాలని ఆయన సూచించారు. భారతదేశంలో విలీనమైన తెలంగాణ పోరాటాన్ని సైతం నేడు కాంగ్రెస్ అధికారికంగా నిర్వహించడంలో తన దొంగ వైఖరి అవలంబిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శేర్లింగంపల్లి నాయకులు శోభన్, కృష్ణ, మధుసూదన్ రావు, సీతారామయ్య, మాణిక్యం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు సాంబశివరావు, అనిల్, విజయ్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## జినిక్ సీడ్స్ ఇండియా పంట దిగుబడి పట్ల

# అవగాహన సదస్సు



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 24 (నినాదం న్యూస్) :** మండల పరిధిలోని, తీగలంచ గ్రామంలోని గొగ్గల బాబు అనే రైతు సింహ రకం (1134) మక్కల పంటను సోమవారం పరిశీలించారు. ఈ మేరకు జీనెక్స్ సీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి పంటపై 500 మంది తగ్గకుండా రైతులతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. హైబ్రిడ్ మొక్కజొన్న కంకులు పొడవుగా బలంగా దీనివల్ల అధిక దిగుబడి రావడంతో ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు. కష్టపడి సాగుచేసిన మొక్కజొన్నల పంటకు అధిక దిగుబడి రాబడి వచ్చినప్పుడే అసలైన ఆనందం లభిస్తుందన్నారు ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యం పాల్ రెడ్డి మాట్లాడుతూ వి విత్తనంలో పంట పండించిన రైతుకు అధిక దిగుబడి రావడం మండల రైతులతో పాటుగా డీలర్లకు కంపెనీకి గొప్ప పేరు ప్రఖ్యాతలు లభించిందని వారు ఆశాభవం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో డీలర్లు గౌడ్ శెట్టి శ్రీనివాసరావు అబ్బు నాగేశ్వరరావు బూరుగడ్డ రాములు వ్యామసాని జనార్దన్ అనుమల వెంకటేశ్వర్లు మర్కోడు ప్రడం నారాయణ కందిమల్ల బసవయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.